● నేడు కేసీఆర్ 70వ జన్మదినం

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 17.2.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10 + 8 + 32 పేజీల బతుకమ్మ అనుబంధం Pages: 10 + 8 + 32 Bathukamma Supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 233 ‖ వెల (Price) రూ.6.50

శనివారం, సూర్యోదయం: 6-42, సూర్యాస్తమయం: 6-18. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: అష్టమి ఉదయం 8-16 వరకు, తదుపరి నవమి. నక్షత్రం: కృత్తిక ఉదయం 8-46 వరకు, తదుపరి రోహిణి. వర్జ్యం: రాత్రి 1-11 నుంచి రాత్రి 2-49 వరకు. రాహుకాలం: ఉదయం 9-36 నుంచి ఉదయం 11-03 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-43 నుంచి ఉదయం 7-29 వరకు. అమృతకాలం: లేదు.




## తెలంగాణే ధ్యాస.. తెలంగాణకు శ్వాస

ఒక సామూహిక స్వప్న సాకారం కోసం అలుపెరగక పోరాడిన యోధుడు కేసీఆర్.

దశాబ్దాల సంకెళ్లు తెంచి, స్వరాష్ట్రాన్ని సాకారం చేసిన జైత్రయాత్రికుడు కేసీఆర్.

తెచ్చిన తెలంగాణకు ప్రగతిబాటలు పరిచి, మైలురాళ్లు దాటించిన ప్రజాసంక్షేమ పథగామి కేసీఆర్.

దేశమంతా తలెత్తి చూసేలా తెలంగాణను తీర్చిదిద్దిన దార్శనికుడు కేసీఆర్.

మొన్న.. నిన్న.. రేపు.. తెలంగాణ వెలుగు దివిటీ.. కేసీఆర్.

అప్పుడూ.. ఇప్పుడూ.. ఎప్పటికీ.. వాన్‌గార్డ్ ఆఫ్ తెలంగాణ.. కేసీఆర్.

పోరాటంలో నవ యువకుడు కేసీఆర్ నేడు 70వ వసంతంలోకి అడుగుపెడుతున్న వేళ.. యావత్తు తెలంగాణ సంబురాల్లో తలమునకలైంది. › 2

**ఇది సప్తతి!.. శతమానం భవతి.. అని జనం దీవెనార్తి**




రేపటి ఆదివారం అనుబంధం.. 'బతుకమ్మ' కేసీఆర్ సప్తతి సందర్భంగా నేటి సంచికతోపాటు అందుకోండి.

## కాళేశ్వరం నీళ్ల కోసం

**పెద్దలింగాపూర్ రైతుల రాస్తారోకో**

కాళేశ్వరం జలాలతో చెరువు నింపి ఎండుతున్న తమ పొలాలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ రైతులు శుక్రవారం రోడ్డుపై బైఠాయించారు. అన్నపూర్ణ ప్రాజెక్టును కాళేశ్వరం నీళ్లతో నింపితే పెద్దలింగాపూర్ చెరువు వేసవిలోనూ మత్తడి దుంకేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నీరందక పంటలు ఎండుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం వెంటనే కాళేశ్వరం నీటిని వదలి పంటలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు.



# తెలంగాణ జీవధార కాళేశ్వరం

**శ్రీరాంసాగర్ ఆయకట్టుకు శాశ్వత భరోసా**

**వరదకాలువ, మిడ్‌మానేరుకు ప్రాణప్రదం**



ఎస్సారెస్పీ ఆయకట్టుకు శాశ్వత భరోసా కల్పించింది. వరదకాలువ రాతనే మార్చింది. ఎల్లంపల్లికి సార్థకత చేకూర్చింది. గొలుసుకట్టు చెరువులకు ఆయువుపట్టయ్యింది. జలసంపదకు నెలవైంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమైంది. ఒక్క మాటలో చెప్పాలంటే కాళేశ్వరం.. తెలంగాణ జీవధార! అయినప్పటికీ కాంగ్రెస్ ఆదినుంచీ ఆ ప్రాజెక్టుపై పనిగట్టుకొని విమర్శలకు దిగుతున్నది. అదేపనిగా కరెంటు చార్జీలు, ఎత్తిపోతలు ఇలా ఏదో సాకుచూపుతూ విఫల ప్రాజెక్టుగా చూపేందుకు యత్నిస్తున్నది. ఇప్పుడు ఏకంగా ప్రాజెక్టు ప్రతిష్ఠను మసకబార్చేందుకు పూనుకున్నది.

- 63 శాతం పెరిగిన నీటి నిల్వ.. చివరి మడికీ చేరిన తడి
- గణనీయంగా పెరిగిన భూగర్భజలం.. మత్స్యసంపద
- ప్రతిష్ఠను మసకబార్చేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నం
- విఫల ప్రాజెక్టుగా చూపేందుకు ఆదినుంచీ విమర్శలు

హైదరాబాద్, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి ఏపీలో గోదావరిపై నిర్మాణం జరిగిన ఒకే ఒక్క భారీ ప్రాజెక్టు శ్రీరాంసాగర్. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని అంటూ ఉమ్మడిపాలకులు ఊదరగొట్టినా ఆచరణలో మాత్రం దుఃఖదాయినిగా మిగిలిపోయిందనేది చేదు వాస్తవం. శ్రీరాంసాగర్ పరిస్థితి చూసుక మురువ.. చెప్పుక › 2వ పేజీలో

## రేవంత్.. తీరు మార్చుకో..!

- కార్మికుల ఆత్మహత్యలు కనిపించడం లేదా?
- గద్దెనెక్కిన తర్వాత హామీలను వదిలేస్తావా?
- ఆటోడ్రైవర్ల ఆగ్రహం.. రాష్ట్ర బంద్ విజయవంతం
- జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీలు
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మల దహనం › 2












## పేటీఎంకు ఫాస్టాగ్ షాక్

- ఇష్యూ బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఔట్
- తొలగించిన ఐహెచ్ఎంసీఎల్
- కస్టమర్లకు ఆర్బీఐ 15 రోజులు గడువు

› 5



## 22 వేల పైకి నిఫ్టీ

376 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్ › 5



## రూ.25 వేలు తగ్గిన ఓలా స్కూటర్లు

› 5







